# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   బుధవారం 29-01-2025   సంపుటి : 06   సంచిక : 258   పేజీలు : 8   వెల : రూ 3-00


## ఏపీ కి బ్రాండ్ ఇమేజ్ తేవడానికి చంద్రబాబు కృషి

విజయవాడ,గత ఐదేళ్ల వైసీపీ పాలన లో ఆంధ్రప్రదేశ్కు వైఎస్ జగన్ చెడ్డ పేరు తీసుకొచ్చారని కేంద్ర గ్రామీణా భివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. వైసీపీ పాలన లో దావోస్ పర్యటనకు వెళ్లే పరిస్థి తి లేదని, వెళ్లినా ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో కూడా నాటి ప్రభుత్వ నేతలకు తెలియదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపై జగన్ అభిమానులు సోషల్ మీడియాలో విమర్శిం చడం మానుకోవాలని హితవు పలికారు. ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసు కొచ్చేం దుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల విలువ రూ.3 లక్షల కోట్ల వరకు ఉంటాయని అన్నారు. కాగా,గుంటూరు-నల్లపాడునుకలిపే పెద్దపలుకలూరు ఆర్వోబీ నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే ఆమోదం తెలిపిందని, రూ.41 కోట్లతో నిర్మించే ఈ ఆర్వోబీ నిర్మాణానికి మరో మూడు వారాల్లో టెండర్ ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


## అరకు ఉత్సవ్ కోసం.. భారీగా నిధుల విడుదల



అమరావతి: అరకు వెళ్లే పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలికాలంలో మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి అందాలను చూడటానికి పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలు కనువిందు చూస్తుంటాయి. అయితే వీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటారు. అలాంటి వారి కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది.అరకులో గిరిజన పండుగ చలి నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేస్తూ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకూ అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. అరకులో చలి పండుగతో పాటు ఫిబ్రవరి 23 తేదీ నుంచి 25 తేదీ వరకూ మారేడుమిల్లిలో పర్యాటక కార్యక్రమాలు నిర్వహించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ అనుమతి కోరారు. ఈ మేరకు అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. పులికాట్ సరస్సుకు వచ్చే ఫ్లెమింగో పక్షుల సందర్శన కోసం ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం కూడా రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జనవరి 31 నుంచి 3 రోజులపాటు అరకులో చలి పండుగ జరగనుంది. దీనికి సంబంధించి చలి ఉత్సవం పేరుతో ప్రభుత్వం పోస్టర్లు విడుదల చేసింది. జిల్లా కలెక్టర్, అధికారులు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అరకు లోయకు చేరుకుని చలి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. దేశంలోని గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలను ఉత్సవాల ప్రాంగణంలో ప్రదర్శించేందుకు అనుమతిచ్చారు. స్టాల్స్ ఏర్పాటు చేయడానికి వలు స్థలాలను కేటాయించారు. జనవరి31న ఈ చలి పండుగకు ముందు, మారథాన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లు.. పెయింటింగ్, రంగోలిలో పోటీలు కూడా నిర్వహించేలా ప్రభుత్వం రూపకల్పన చేపట్టింది.

# విజయసాయి రాజకీయ సన్యాసంపై అనుమానాలు?

**తాత్కలిక ఉపశమనం కోసం ఎత్తులు వేస్తున్నారా**
**జగన్‌తో దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం**



అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ): అధికారం ఉంటే దుర్యోధనుడిలా విర్రవీగడం..అధికారం లేకుంటే పాండవుల్లా అజ్ఞాతవాసం చేయడం ఇప్పుడు రాజకీయాల్లో కనిపిస్తున్న ధోరణి. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలకు దూరంగా ఉండడం మేలన్న భావనలో కొందరు..అధికార పార్టీలో చేరడంలోమరికొందరు కాలం వెళ్లదీస్తున్నారు. నిజానికి నిబద్ద రాకీయాలు,. నిజాయితీ రాజకీయాలకు కాలంచెల్లింది. ప్రజాసేవ ముసుగులో అందరూ చేసేది స్వార్థ వ్యాపారాలే తప్ప మరోటి కాదు. ఎపిలో ఇప్పుడు పలువురు రాజకీయ నేతల తీరు దీనికి అద్దం పడుతోంది. వైకాపాకు చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీఆనామ నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్న అనుమానం సహజంగానే కలుగుతుంది. నిజానికి ఇది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. ఏడు మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోయిన నాటి నుంచి ఆయన వైఖరిలో మార్పు వచ్చింది.అధికారంలో ఉన్నప్పుడు కూడా జగన్‌రెడ్డి ఆయనను దూరం పెట్టారు.దీంతో ఆయన పార్టీలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తూ వచ్చినాఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఒక దశలో భావించారు.అయితేజగన్‌రెడ్డిఒత్తిడితేవడంతో పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జిగా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోవడం లేదని కూడా విజయసాయిరెడ్డి తాజాగా ప్రకటించారు. అయితే విజయసాయిరెడ్డి సేవలు అవసరమని భావిస్తే జగన్ మళ్లీ పిలుస్తారు. అధికారం వస్తే అన్నీ తారుమారవుతాయని చూస్తూనే ఉన్నాం. తెలుగుదేశం పార్టీ తనను దగ్గరకు రానివ్వదు కనుక భారతీయ జనతా పార్టీలో చేరిపోవాలని కొన్ని రోజుల క్రితం ఆయన భావించారు. తనతో పాటు ఏడెనిమిది మంది రాజ్యసభ సభ్యులను తీసుకువస్తానని, పార్టీలో చేర్చుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి అర్జీ పెట్టుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడటానికి కారణం అయిన తెలుగుదేశం పార్టీ ఆమోదం లేకుండా పార్టీలో చేర్చుకోలేమని విజయసాయికి తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి వ్యతిరేకత రాకుండా చూడడం సాధ్యం కాక పోవడంవల్లనే ఆయన తప్పుకున్నారని అంటున్నారు. జగన్‌రెడ్డిపై పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులలో అప్రూవర్‌గా మారితే భారతీయ జనతా పార్టీలో చేరడానికి తాము క్లియరెన్స్ ఇస్తామని తెలుగు దేశం ముఖ్యులు ఆయనకు స్పష్టంచే శారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అవినీతి కేసులలో అప్రూవర్‌గా మారితే తనకు ముప్పు తప్పదని భావించిన విజయసాయి రెడ్డి.. మనసు మార్చుకు న్నారని మరికొందరి ప్రచారంగా ఉంది. 2029 నాటికి చంద్రబాబు బతి కుంటే అప్పుడు తాము అధికారంలోకి వచ్చి ఆయనను జైలుకు పంపుతామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు కూడా. బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరి తోక ముడిచారు. చంద్రబాబును తిడుతూనే జనసేనాని పవన్ కల్యాణ్‌ను కీర్తించారు. కూటమిలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. వాస్తవానికి వైఎస్ రాజశేఖరరెడ్డితో విజయసాయికి పరిచయం ఏర్పడిన నాటి నుంచి ఆ కుటుంబానికి విధేయుడిగా ఆయన ఉండిపోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడిటర్‌గా తన తెలివితేటలను ఉపయోగించి క్విడ్ ప్రో కోకు తెర లేపారు. జగన్‌రెడ్డితో అనతికాలంలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మింపజేశారు. మన దేశంలో రాజకీయ అధికారాన్ని మించిన అధికారం లేదు. అలాంటిది ఉన్న ఎంపీ పదవిని కూడా ఆయన ఎందుకు వదులుకుంటున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. జగన్‌పై సీబీఐ, ఈడీ కేసులలో విచారణ ముందుకు సాగకుండా ఢిల్లీ స్థాయిలో విజయసాయి తన వంతు కృషి చేశారని అంటున్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలకు విధేయుడిగా మారిపోయారు. ఈ విధంగా స్వామి కార్యం, స్వకార్యం చక్కదిద్దుకుంటూ వచ్చారు. అయితే కుటుంబపరంగా, రాజకీయంగా సమస్యలు చుట్టుముట్టడంతో ఆయన కొన్ని రోజులుగా మానసికంగా నలిగిపోయారని చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వారి పాపాలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. మద్యం, ఇసుక, భూముల విషయాల్లో విజయసాయిరెడ్డి చేతివాటంపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రంలో, అటు కేంద్రంలో ప్రతికూల పరిస్థితులు ఉండటంతో ఇక లాభం లేదనుకున్న విజయసాయిరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్టు ప్రకటించి ఉంటారు. రాజ్యసభ్యుడిగా ఉన్నా జగన్‌కు అనుకూలంగా ఉండలి. అదికూడా లేకపోతే స్వేచ్ఛగా ఉండొచ్చన్న సూచలనతో ఆయన రాజీనామా చేశారని అంటున్నారు. మొత్తంగా మున్ముందు ఏ కేసు ఎలా ముందుకు వస్తుందో ఇప్పుడేచెప్పలేం.

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ - షర్మిల



విజయవాడ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే. సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. చంద్రబాబు నిన్నటి ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనం. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారు. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలట. మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు గారి తీరు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారు. 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారు. కోటిన్నర మంది మహిళలను మోసం చేశారు. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని అన్నారు.పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, వైకాపా ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని, జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే బాబు, ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరం. 'సూపర్ సిక్స్' పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారం. రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరే. తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని.. పథకాల అమలుపై దృష్టి పెట్టండని అన్నారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగండి. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించండి. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్ళిందో తేల్చండి. పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోండని అన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చాతనైతలేదు

**అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**
**నల్లగొండ రైతు ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్**




నల్గొండ,జనవరి28(ఆర్ఎన్ఎ): సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చాతకావడం లేదని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అన్ని విధాలుగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నల్లగొండ జిల్లాలో రైతు ధర్నాలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పాలకులపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు గొడ్డు కారంతో అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఐటీ టవర్ కళ తప్పిందని విమర్శించారు. తన రాక సందర్భంగా నల్లగొండ ప్రజల ఆదరణ చూస్తుంటే.. తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని, విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని అన్నారు. కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'ఇవాళ నల్లగొండ పట్టణంలో అడుగుపెట్టగానే మహాత్మాగాందీ యూనివర్సిటీ దగ్గర మూడు, నాలుగు వందల మంది విద్యార్థులు రోడ్డు మీదికి వచ్చింద్రు. 'అన్నా కేసీఆర్ పాలనలో మాకు అన్ని వసతులు ఉండేవి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గొడ్డు కారంతో అన్నం తినే దుస్థితి వచ్చింది. ఒకసారి మీరు మా క్యాంపస్‌కు రావాలె' అన్నరు. తప్పకుండా మధ్యాహ్నం రెండున్నర గంటలకు వస్త అని వాళ్లకు చెప్పి వచ్చిన. అక్కడి నుంచి బయలుదేరి ముందుకు రాంగనే కళ తప్పిన ఐటీ టవర్ కనిపించింది. వెంకట్‌రెడ్డి వచ్చినంక అండ్ల ఎవలన్న ఉన్నరో.. లేకుంటే తాగుబోతుల అడ్డా అయిందోగానీ, మొత్తానికైతే ఐటీ టవర్ కళ తప్పింది' అన్నారు. 'అక్కడి నుంచి కొంచెం ముందుకు రాంగనే.. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఇక్కడి దాకా (రైతు ధర్నా ప్రాంగణం) జనం భారీ సంఖ్యలో కనిపించారు. దాంతో నాకు ధర్నాకు వచ్చినట్టు అనిపించలే. కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యింద్రు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చింది. మళ్లీ భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యిండు అనిపించింది. ఒక విజయోత్సవ ఊరేగింపు జరిగినట్లుగా ఉంది. భారీగా ధర్నాకు తరలివచ్చిన నల్లగొండ రైతు బిడ్డలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని కేటీఆర్ చెప్పారు.

## ఫిబ్రవరి ఒకటవ తేదీన పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, జనవరి 28:- ఫిబ్రవరి ఒకటవ తేదీన రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులకు అందించడంలో భాగంగా జిల్లాలో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు..మంగళవారం సాయంకాలం ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులకు అందించే కార్యక్రమ నిర్వహణపై ఎంపిడిఓ లతో, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడంతో పాటు, రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణాలలో భాగంగా జిల్లాలో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు....జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పందిపాడు గ్రామంలో మంత్రివర్యులు ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు.. ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. లబ్దిదారులు ఎక్కువగా ఉన్న చోట కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించడం తో పాటు పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, లబ్దిదారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరయ్యే విధంగా ఆహ్వానించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... ఈ కార్యక్రమంతో పాటు ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అనంతరం సబ్ కలెక్టర్, ఆర్డీవో లకు కార్యక్రమ నిర్వహణపై సూచనలు ఇచ్చారు.టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## విషాదంగా యూపి లడ్డూ మహోత్సవం

### వేదిక కూలి ఐదుగురు దుర్మరణం

లక్నో,జనవరి28(ఆర్ఎన్ఎ): ఉత్తర ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లడ్డూ మహోత్సవం నిర్వహిస్తున్న ఓ వేదిక కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. 60 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యూపీలోని బాగ్‌పత్‌లో ఆదినాథుడి నిర్వాణ లడ్డూ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా చెక్కతో ఏర్పాటుచేసిన వేదిక కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. అంతేకాక.. జైన శిష్యులు, పోలీసు సిబ్బందితో సహా 60 మందికి పైగా గాయపడ్డారు. మరికొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.


# సంపాదకీయం

బుధవారం 29-01-2025

## ఏడాది ముందే ముగిసిన చరిత్ర

నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరుకుంది. 2026 మార్చి నాటికి వారి కథ ముగించేస్తాం" ఈ మధ్య కాలంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అంతకంటే ముందే మావోయిస్టు ఉద్యమాన్ని అణిచేసే పనిలో కేంద్ర బలగాలు ఉన్నట్టు కనిపిస్తోంది. కొత్త ఏడాది వచ్చి 20 రోజులు పూర్తికాకముందే రెండు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. తాజాగా జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 16 మంది చనిపోయారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, గుడ్డూ లాంటి వాళ్ళు ఉన్నారు. ఇది మావోయిస్టులకు చావు దెబ్బగా చెప్పవచ్చు.కోబ్రా, అఖీఖఈ దళాలతో పాటు లొంగిపోయిన మాజీ నక్సలైట్స్‌కు శిక్షణనిచ్చి మావోయిస్టులపైకి ప్రయోగించడం భద్రతా దళాలకు ప్లస్ అయింది. దండకారణ్యంలోని అణువణువు తెలిసిన ఈ మాజీ నక్సలైట్లను ముందు పెట్టి భద్రత దళాలు వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు 1000 మంది సైనికులు పన్నిన పద్మవ్యూహంలో 60 మంది మావోయిస్టులు చిక్కుకుపోయినట్టు సమాచారం. ఎటువైపు తప్పించుకోకుండా వారికున్న అన్ని దారులు మూసేయడంతో నక్సలిజం చిక్కుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయారు. ఇక్కడ వారు చేసిన చివరి అతి పెద్ద ఆపరేషన్ అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమా హత్యలే. ఇది జరిగి 7 ఏళ్లు దాటిపోయింది. ఆ ఘటన తర్వాత ఉత్తరాంధ్రలో పోలీసుల ఎదురుదాడి ఎక్కువ అవ్వడంతో యాఃలో మావోయిస్టులు ఖాళీ అయిపోయారు. ఆ హత్యలకు సూత్రధారి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టులు ఇప్పుడు నాయకులు లేక అల్లాడుతున్నారు. ఖీఐ, అజాద్ లాంటి వాళ్లు చనిపోయారు. గణపతి ఏమయ్యాడో తెలియదు. హిడ్మా అజ్ఞాతంలో ఉన్నాడు. మిగిలిన నాయకుల్లో కొందరు వృద్ధాప్యంతోనూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మావోయిస్టులకి దిశానిర్దేశం చేసేవారు కరవయ్యారు. ప్రజల మద్దతు కోల్పోవడం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమానికి పీడిత గ్రామాల మద్దతు ఉండేది. కాని ఇటీవల కాలంలో ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగడం, ఎక్కడ ఏం జరిగినా ప్రభుత్వంలోని పెద్దల వరకు ఆ సమస్యను తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం మారుమూల గ్రామాలకు కూడా లేకుండా పోయింది. దిశ లేని ప్రయాణం60 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం చెప్పుకోవడానికి ఒకటి రెండు విజయాలు మినహా సాధించిందేమీ లేదనే అభిప్రాయం సామాన్యుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ లాంటి దేశాల్లో సైతం చివరికి తుపాకీ విడిచిపెట్టి ఓటింగ్ ద్వారా అధికారంలోకి రాగలిగారు వామపక్ష అతివాదులు. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి ఉంది. మన దేశంలో మాత్రం మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ పాయింట్ ఏంటి అన్నది వాళ్ల నాయకులే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. పోలీసులు మావోయిస్టుల మధ్య జరుగుతున్న 60 ఏళ్ల రక్తపాతానికి అంతిమ అధ్యాయం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఆగిపోయిన రిక్రూట్మెంట్లుఒకప్పుడు మావోయిస్టులు ఉన్నత విద్యాసంస్థల్లో చదివి నిరుద్యోగం, ప్రజా సమస్యల పట్ల ఆవేశం ఉన్న వారిని గుర్తించి తమ ఉద్యమంలోకి ఆహ్వానం పలికేవారు. కానీ ఇప్పుడు గ్లోబలైజేషన్ పుణ్యమా అంటూ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందే ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయి. దానికి తోడు సంప్రదాయ కోర్సుల స్థానంలో ఇంటర్మీడియట్ నుంచే ఎంసెట్ అని ఐఐటీ అని స్టూడెంట్స్‌కి చదువు తప్ప మరో అంశం మీద దృష్టి పెట్టేంత టైం దొరకడం లేదు. పోటీ ప్రపంచంలో పరిగెట్టడం మినహా అతివాద ఉద్యమంలోకి అడుగుపెట్టే అంత టైం లేదు. దానితో బాగా చదువుకున్న విద్యావంతులు మావోయిస్టుల్లోకి రిక్రూట్ కావడం లేదు వేటాడేస్తున్న భద్రతా దళాలుఒకప్పుడు ఏదైనా ఎన్కౌంటర్ జరిగితే దాని మీద వంద ఎంక్వయిరీలు, ప్రజాసంఘాల పోరాటాలను పోలీసులు ఎదుర్కోవాల్సి వచ్చేది. అది ఎదురు కాలుల్లో భాగంగా జరిగిందని వారి నుంచి వివరణ వచ్చేది. రాజకీయ పార్టీలు కూడా వాటిపై స్పందించడానికి పెద్దగా ఇష్టపడేవి కావు. కానీ ప్రస్తుతం మావోయిస్టులపై జీరో టోలరెన్స్‌తో ఉన్నామని లొంగిపోవడం లేదాచచ్చిపోవడం తప్ప మరొక ఆప్షన్ లేదని కేంద్ర హోంమంత్రి స్థాయిలో డైరెక్ట్‌గా చెప్పేస్తున్నారు. అందుకే భద్రతా దళాలు మరింత వేగంగా చొచ్చుకుపోతున్నాయి. పెరిగిన సాంకేతిక సహాయంపోలీసులు, భద్రతా దళాలకు గతంలో ఎన్నడూ లేనంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్‌ఫ్రారెడ్, నైట్ విజన్ కెమెరాలు, డ్రోన్ల వినియోగం కేంద్ర బలగాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా డ్రోన్ల సహాయంతో దట్టమైన అడవుల్లోనూ మావోయిస్టుల కోసం జల్లెడ పట్టేస్తున్నారు. మావోయిస్టులు మాత్రం ఇంకా చాలావరకు సంప్రదాయ ఆయుధాలతో పోరాడుతున్నారు. దీంతో భద్రతా దళాలదేపై చేయి అవుతోంది. అర్బన్ ఏరియా నుంచి కరువైన మద్దతు ఒకప్పుడు మావోయిస్టులకు అర్బన్ ఏరియాల్లో సైతం షెల్టర్స్ ఉండేవి. అలాంటి వాటిని ఉపయోగించుకునే గతంలో ఐపీఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర లాంటి ఆఫీసర్లను హత్య చేశారు నక్సలైట్లు. కానీ రాను రాను అర్బన్ ఏరియాల్లో మావోయిస్టులకు మద్దతు కరవైంది. షెల్టర్స్ మొత్తం పోలీస్ నిఘాలోకి వచ్చేశాయి. దానితో ఉన్న కొద్దిమంది నక్సలైట్లు రిమోట్ ఏరియాలకే పరిమితం అయిపోయారు. అలాంటి వారినివివిధశాఖలభద్రతదళాలుసంయుక్తంగా వేటాడుతున్నాయి.

## చైనీస్ డీప్‌సీక్ యాప్ సంచలనం.. అమెరికా కంపెనీలకు ట్రంప్ వార్నింగ్




న్యూయార్క్: డీప్‌సీక్ యాప్.. అమెరికాలో సంచలనం సృష్టిస్తోంది. చైనాకు చెందిన ఆ కొత్త తరహా ఏఐ యాప్.. వారం క్రితమే మార్కెట్లోకి రిలీజైంది. కానీ ఆ యాప్ అమెరికా మార్కెట్‌తో పాటు ప్రపంచదేశాల్లో మార్కెట్లను షేక్ చేస్తున్నది. డీప్‌సీక్ టెక్నాలజీ.. అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొల్పులాంటిదని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. లేజర్ ఫోకస్‌తో కాంపిటీషన్‌పై దృష్టి పెట్టి విజయం సాధించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన డీప్‌సీక్ యాప్ తన ప్రత్యర్థులను వెనక్కి నెట్టేసింది. చాట్‌జీపీటీని కూడా డీప్‌సీక్ యాప్ వెనక్కి నెట్టేసింది. అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఫ్రీగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా డీప్‌సీక్ నిలిచింది. డీప్‌సీక్ టెక్నాలజీతో.. అమెరికా ఏఐ ఇండస్ట్రీ ఆందోళనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి.తక్కువ ఖర్చుతో తయారైన డీప్‌సీక్ ఏఐ యాప్‌తో.. అమెరికా స్టాక్‌మార్కెట్‌లో ప్రకంపనలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ వణికిపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మేటిగా భావించిన ఎన్విడియా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఒక్కసారిగా ఆ కంపెనీ 500 బిలియన్ల డాలర్లు కోల్పోయింది. అనేక టెక్నాలజీ కంపెనీల షేర్లు కూడా సోమవారం ట్రేడింగ్‌లో పతనం అయ్యాయి. అయితే ఆ రోజునే తమపై సైబర్ దాడి జరిగినట్లు డీప్‌సీక్ కంపెనీ వెల్లడించింది.తన లేటెస్ట్ మోడల్‌పై డీపీసీక్ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. జానుస్-ప్రో-7బీ మోడల్ .. ఇమేజ్ జనరేషన్‌లో అత్యద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నది. ప్రత్యర్థులు ఓపెన్‌ఏఐ, స్టెబిలిటీ ఏఐ కన్నా మెరుగ్గా జానుస్ మోడల్ ఉందని డీప్‌సీక్ తెలిపింది. డీప్‌సీక్‌కు చెందిన చాట్‌బాట్ యాప్‌ను జనవరి నెలలో డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వాట్ ఈజ్ డీప్‌సీక్ అని ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చ్ జరుగుతోంది. కోట్లాది సంఖ్యలో నెట్ యూజర్లు ఆ యాప్ గురించి అన్వేషిస్తున్నారు. డీప్‌సీక్ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్ తర్వాత మళ్లీ.. డీప్‌సీక్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారు. ప్రస్తుతం చైనాలో కొత్త సంవత్సర వేడుకలు సాగుతున్నాయి. చైనీస్ సోషల్ మీడియాలో ఏఐ, డీప్‌సీక్.. ట్రెండింగ్ టాపిక్‌గా నడుస్తోంది. కొత్త ఇయర్‌కు డీపీసీక్ పెద్ద గిఫ్ట్ అని చైనీయులు భావిస్తున్నారు.ఇప్పటికే అమెరికాలో పాపులర్ అయిన టిక్‌టాక్‌ను మైక్రోసాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం కలుగుతుందని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదాయాన్ని మరింత పెంచడం కోసం, ఈ రాష్ట్ర బాగోగుల కోసం, ఈ రాష్ట్రంలో ఒక గొప్ప ఇండస్ట్రీని పెట్టడం కోసం వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా లక్షలాది, కోట్లాది రూపాయల రెవెన్యూ విచ్చే విధంగా ప్లాన్ చేయడం కోసం మొబిలిటీ వ్యాలీ అనే కార్యక్రమానికి సంకల్పించిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.మరి గత ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ అని ఒక రేస్ కూడా నిర్వహించడం



జరిగింది. మరి అదే రేసు ఇంకా నాలుగు సార్లు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా జరగాల్సి ఉండే. కానీ ఈరోజు రేవంత్ రెడ్డి అనాలోచిత చర్య వల్ల మొబిలిటీ వ్యాలీ రాకుండా పోయింది. ఒక పన్ను కట్టే సిటిజెన్‌గా రాష్ట్ర ఖజానాకు పన్నులు కడుతున్న నాకు నష్టం జరిగింది, తెలంగాణ ప్రజలకు నష్టం జరిగిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణలో వేలాది ఉద్యోగాలు వచ్చే అవకాశం కోల్పోయిన మనం ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ప్రశ్నించాలి. వారి పాత్రనే ఎక్కువగా ఉన్నది. ఆనాటి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దాలి, లక్షలాదిమందికి వేలాది మందికి ఉద్యోగాలు ఇవ్వాలన్న సంకల్పంతోని పెట్టుబడి పెడితే ఆ పెట్టుబడి నీరు గారే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరించారు. ఈ సందర్భంగా నేను ఇవాళ నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ముఖ్యమంత్రి మీద కూడా కేసు పెట్టాలని మొత్తం రీసెర్చ్ చేసి ఆ సమాచారాన్ని సేకరించి నా ఫిర్యాదులో పొందుపరిచాను అని ఆర్ఎస్పీ తెలిపారు.

## ముగిసిన కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం పదవీకాలం

**చివరి రోజు కార్పొరేటర్లను సన్మానించేందుకు ప్రత్యేక సమావేశం**

**కాషాయ కండువా కప్పుకుని... కార్పొరేటర్లను సన్మానించేందుకు సిద్ధమైన మేయర్ సునీల్ రావు**

**బిజెపి కండువా కప్పుకుని... సన్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, సమావేశం నుండి వాకౌట్ చేసిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు.**

**మేయర్ కు వ్యతిరేకంగా నినాదాలు**

**కరీంనగర్ నగర పాలక సంస్థలో స్వల్ప ఉద్రిక్తత**

కరీంనగర్‌జనవరి 28, (న్యూస్ పల్స్) కరీంనగర్ నగర పాలక సంస్థ గడువు ముగిసింది. ముగింపు సందర్భంగా కార్పొరేటర్లకు సన్మానం ఏర్పాటు చేయక బిఆర్ఎస్ కార్పొరేటర్ నిరసన ఆందోళన స్వల్ప ఉధృతకు దారి తీసింది. మేయర్ సునీల్ రావు మూడురోజుల క్రితం బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. మేయర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా కార్పొరేటర్ భర్తలను సమావేశంలోకి అనుమతించకుండా గేటు వద్దనే పోలీసులు అడ్డుకోవడం పై నిరసన తెలిపారు. నిరసన ఆందోళనతో మహిళా కార్పొరేటర్ ల భర్తలను సమావేశంలోకి అనుమతించారు. కాషాయ కండువా కప్పుకుని మేయర్ కార్పోరేటర్ లను సన్మానించడాన్ని వ్యతిరేకించారు. సాంప్రదాయ పద్ధతిలో సన్మానం చేయకుండా కాషాయ కండువా కప్పుకుని సన్మానం చేయడం అవమానకరంగా భావిస్తు సమావేశం నుండి బిఆర్ఎస్ కార్పోరేటర్ లు వాకౌట్ చేశారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య కరీంనగర్ నగర పాలక సంస్థ చివరి సమావేశం స్వల్ప ఉద్రిక్తతతో ముగిసింది.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసుల

రామగుండం,రామగుండం ఎన్టీపీసీ లో తెలంగాణ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పై ప్రజాభిప్రాయ సేకరణ వద్ద ఓ పోలీస్ అధికారి వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అనిల్ కుమార్ హాజరు కాగా వారి వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు. ఒక్క ఎమ్మెల్యే వాహనాన్ని మాత్రమే అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో ఏసిపికి ఎమ్మెల్యే అనుచరులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎసిపి తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిన ఏసిపి వెనక్కు తగ్గకుండా ఊగిపోయారు. తోటి పోలీసులు సముదాయించిన అందకపోవడంతో ఎమ్మెల్యే అనుచరులు ఏసిపి తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. ప్రజాభిప్రాయ సేకరణ కు వస్తున్న తమను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పోలీసుల తీరుపై మండిపడ్డారు.

## గూగుల్ మ్యాప్స్‌లో మారిన గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు.. అయితే అక్కడ మాత్రమే




వాషింగ్టన్: గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గూగుల్ మ్యాప్స్ ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికాగా చూపించనుంది. ఈ నెల 25న గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును మార్చుతూ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గూల్స్ మ్యాప్స్‌లో కూడా మార్పులు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అయితే ఇది అమెరికాలోని వినియోగదారులకు మాత్రమే కనిపిస్తుందని వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా అది గల్ఫ్ ఆఫ్ మెక్సికోగానే ఉంటుందని స్పష్టం చేసింది. అధికారికంగా అప్‌డేట్‌లు వచ్చినప్పుడు తాము కూడా మార్పులు చేస్తామని తెలిపింది.అధ్యక్షుడి ఆదేశాల మేరకు గల్ఫ్ ఆఫ్ మెక్సికో ఇప్పుడు అధికారికంగా గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారిందని ట్రంప్ కార్యవర్గం గత శనివారం ప్రకటించింది. అదేవిధంగా అమెరికాలోని ఎత్తయిన అలస్కన్ శిఖరం డెనాలిని మౌంట్ మెకిన్లీగా మార్చామని తెలిపింది. ఈ మార్పులు అమెరికా అసాధారణ వారసత్వాన్ని కాపాడటంతోపాటు గల్ఫ్ ఆఫ్ ఆమెరికా చరిత్రను భవిష్యత్ అమెరికన్లు సంబురంగా జరుపుకుంటారని పేర్కొంది.ఉత్తర అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సుముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన ఈ ప్రదేశం ప్రపంచంలోనే 9వ అతిపెద్ద జలవనరు. తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే లభిస్తుంది. కాగా, గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మార్పును తొలి నుంచి మెక్సికో వ్యతిరేకిస్తున్నది.ఇక, అలస్కా శిఖరాన్ని గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు విలియం మెకిన్లీ గౌరవార్థం మౌంట్ మెకిన్లీ అని పిలిచేవారు. ఆ తర్వాత 1975లో రాష్ట్ర అభ్యర్థన మేరకు దానిని డెనాలిగా మార్చారు. డెనాలి అంటే కోయుకాన్ భాషలో ఎత్తు అని అర్థం.

## చిలుకానగర్ లో హిందూ స్మశాణ వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన పాల్గొన్న నగర మేయర్ విజయలక్ష్మి

మేడ్చల్,జనవరి 28, (న్యూస్ పల్స్) ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుకానగర్ డివిజన్లో 1.98కోట్ల నిధులతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మేయర్ గద్వాల విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ... చిలకానగర్ డివిజన్ లో గత నాలుగు సంవత్సరాల నుండి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సూచనల మేరకు అనేక అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడం జరిగింది.ఈ సంవత్సరం చివరణలో జిహెచ్ఎంసి ఎన్నికలు ఉండబోతున్నాయి. ఈ ముప్పై తేది నుండి కౌన్సిల్ మీటింగ్ ఉంటుంది. కౌన్సిల్ మీటింగ్ లో కుర్చీలు ఎత్తుతూ గొడవలకి దిగకుండా పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి గురించి మాట్లాడాలని మేయర్ పేర్కొన్నారు.150 డివిజన్లో అభ్యర్థులు అధిక శాతంలో వారే నిలబడే అవకాశం ఉన్నందున అభివృద్ధి పనులతో డివిజన్ ప్రజల మనసులు గెలుచుకొని వారి వారి గెలుపునకు కృషి చేసుకోవాలన్నారు.కౌన్సిల్ మీటింగ్ లో డివిజన్ అభివృద్ధి కోసం మాట్లాడితే తగినంత సమయం ఇస్తాను అన్నారు.

## 30 రోజుల పెరోల్‌పై రిలీజైన గుర్మీత్ రామ్ రహీమ్

చండీఘడ్: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ హర్యానాలోని రోహతక్ జైలు నుంచి రిలీజయ్యాడు. అతనికి 30 రోజుల పెరోల్ మంజూరీ చేశారు. సిర్సాలో ఉన్న డేరా ప్రధాన కార్యాలయానికి ఆయన వెళ్లిపోయారు. రోహతక్‌లోని సునరియా జైలులో గుర్మీత్ శిక్ష అనుభవిస్తున్నారు. రేప్ కేసులో నిందితుడైన గుర్మీత్ 2017లో జైలుకు వెళ్లాడు. అయితే జైలు నుంచి బయటకు వచ్చి.. సిర్సాలోని కార్యాలయానికి ఆయన మొదటిసారి వెళ్లారు. గతంలో పేరోల్ తీసుకున్నప్పుడు అతను యూపీలోని భాగ్‌పాత్‌లో ఉన్న ఆశ్రమంలో ఉండేవారు.ఈసారి 10 రోజులు సిర్సాలో ఆ తర్వాత మిగితా రోజులన్నీ భాగ్‌పాత్‌లో ఉండనున్నట్లు తెలుస్తోంది. డేరాను విజిట్ చేయరాదు అని ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఇద్దరు భక్తుల్ని రేప్ చేసిన కేసులో గుర్మీత్ 20 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయనకు 20 రోజుల పాటు పెరోల్ ఇచ్చారు. అప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ ఇవ్వగా, ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ మంజూరీ చేశారు.



# మెజార్టీ రాజ్యసభ సభ్యులు బీజేపీలోకేనా

విజయవాడ, జనవరి 28, 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన నాలుగైదు నెలల తరవాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు.ఆయన అలా వెళ్లడం ఆలస్యం ఇటు.. ఒక్క కనకమేడల రవీంద్ర తప్ప మిగతా రాజ్యసభ సభ్యులంతా బీజేపీలో విలీనమయ్యారు. వారు ఆషామాషీ వ్యక్తులు కాదు. చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తులు అయిన సుజనా చౌదరి,సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వాళ్లు. వారిని చంద్రబాబే బీజేపీలోకి పంపించారని వైసీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. జగన్ కూడా పలుమార్లు అదే చెప్పారు. ఇప్పుడు సేమ్ అదే పరిస్థితి వైసీపీలో కనిపిస్తోంది. వైఎస్ జగన్ కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం లండన్ వెళ్లారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. జగన్ తో మాట్లాడకుండా విజయసాయిరెడ్డి రాజీనామాలు చేసే అవకాశాలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలోనూ చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ, అమిత్ షాల పేర్లను కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా మరికొందరు ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తారని అంటున్నారు. మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు.

కానీ ఆయన తాను దావోస్‌లో ఉన్నానని వచ్చిన తర్వాత మాట్లాడతానని చెబుతున్నారు. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. పదవి కాలం ఇంకా మూడేళ్ల వరకూ ఉన్నా హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి, రాజీనామా చేస్తే ఆ సీటు ఖచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. అయినా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతం తీసుకున్న నిర్ణయం మేరకు తీసుకున్నారని అనుకోవచ్చు. అదే నిజమైతే.. ఒకరిద్దరు తప్ప వైసీపీకి ?ందరు ఎంపీలు రాజీనామాలు చేసే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ అక్రమాస్తుల కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఇంకెవరైనా రాజీనామాలు చేసినా వారు బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పుకండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. బీజేపీకి రాజ్యసభ సభ్యుల అవసరం ఉంది. వైసీపీకి బీజేపీ గుడ్ లుక్స్ లో ఉండటం చాలా అవసరం. లేకపోతే పార్టీని కాపాడుకోవడం కష్టమవుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీని కాపాడుకున్నట్లే తన పార్టీని కాపాడుకోవాలని అనుకుంటున్నారని భావిస్తున్నారు. ఏది నిజమన్నది భవిష్యత్ పరిణామాలు చెబుతాయి.

## చివరకు ఆ నలుగురేనా...

ఒంగోలు, జనవరి 28, వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. అధికారం కోల్పోయిన 2024 లో 11 మంది వరకూ ఉన్న రాజ్యసభ సభ్యుల సంఖ్య ఇప్పుడు ఏడుకు చేరింది. నలుగురు సభ్యులు పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇందులో తిరిగి ఇద్దరు తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య, విజయసాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేయగా అందులో బీద రవిచంద్ర టీడీపీ నుంచి, ఆర్. కృష్ణయ్య బీజేపీ నుంచి తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే ఉండటం, కూటమి పార్టీలకు అత్యధిక స్థానాలు ఉండటంతో రాజ్యసభ పదవి ఖాళీ అయితే అది కూటమి పార్టీల ఖాతాల్లో పడుతుంది.అయితే అధికారికంగా మనకు చూపుతున్న లెక్కలు ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు సభ్యులు ఉన్నారని మాత్రమే కానీ, అనధికారికంగా ఆరు మాత్రమే లెక్కలు వేసుకోవాలి. వైసీపీ రాజ్యసభ సభ్యులుగా ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాధరెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. పరిమళ్ నత్వానీ పేరుకు వైసీపీ రాజ్యసభ సభ్యుడే అయినప్పటికీ ఆయన అదానీకి అత్యంత సన్నిహితుడు కావడంతో రాజ్యసభలో బీజేపీకి మద్దతుగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. అంటే అనధికారికంగా ఆరుగురు రాజ్యసభ సభ్యులు మాత్రమే వైసీపీ విప్ ప్రకారం రాజ్యసభలో వ్యవహరించే అవకాశముంది.అయితే వీరిలో పార్టీకి గట్టిగా ఉండేది నలుగురే కనిపిస్తున్నారు. అందులో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డిలు మాత్రమే కొనసాగే అవకాశాలున్నాయని పార్టీ నేతలే లెక్కలు వేసుకుంటున్నారు. వైవీ సుబ్బారెడ్డి పార్టీ అధినేత వైఎస్ జగన్ కు బాబాయి కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవన్న అంచనా ఉంది. అలాగే గొల్ల బాబూరావు కూడా తొలి నుంచి జగన్ కు ఆత్మీయుడు కావడంతో ఆయన కూడా వెళ్లే అవకాశాలు లేవు. ఆయన ఇటీవల తాను పార్టీని వీడేది లేదని చెప్పారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ సయితం జగన్ కు అత్యంత సన్నిహితుడు. నమ్మకస్థుడు. ఆయన పార్టీ మారే అవకాశం లేదంటున్నారు. నిరంజన్ రెడ్డి న్యాయవాది కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవు. జగన్ కేసులన్నీ ఆయనే చూస్తారు.ఆళ్ల అయోధ్య రామిరెడ్డి విషయంలో అనేక అనుమానాలున్నాయి.

## తిరుమలలో రథసప్తమికి ఘనంగా ఏర్పాట్లు

తిరుమల, జనవరి 28, ఫిబ్రవరి 04న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమిని నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై ఈవో శ్యామలరావు సమావేశం నిర్వహించారు.భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు.

భక్తులకు కీలక సమాచారం :

రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై మలయప్ప స్వామి వారు ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించనున్నారు.

ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.


వాహనం వివరాలు:

ఉ. 5.30 – 8 గం.ల వరకు (సూర్యోదయం) – సూర్య ప్రభ వాహనం
ఉ. 9 – 10 గంటల వరకు – చిన్న శేష వాహనం
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు – గరుడ వాహనం
మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు – హనుమంత వాహనం
మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు – చక్రస్నానం
సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు – కల్పవృక్ష వాహనం
సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు – సర్వభూపాల వాహనం
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు – చంద్రప్రభ వాహనం

రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు. తిరుపతిలో ఫిబ్రవరి 3 – 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయరు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 03న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. ప్రత్యేక ప్రవేశ దర్శనం (టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ, నిఘా మరియు భద్రత, శ్రీవారి సేవకులు, పుష్పాలంకరణ , విద్యుత్ అలంకరణలు, ఇంజనీరింగ్ పనులు తదితర అంశాలపై శాఖలవారీగా ఈవో అధికారులకు సూచనలు జారీ చేశారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరి!



విజయవాడ, జనవరి 28, రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా సరే అంత ఆషామాషీగా తీసుకోరు నాయకులు. నాన్నకు ప్రేమతో సినిమాలో చెప్పినట్టు బటర్‌ఫ్లై ఎఫెక్ట్ పాలిటిక్స్‌లో కచ్చితంగా ఉంటుంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కీలక నేతలు తీసుకున్న నిర్ణయం వెనుకాల చాలా పెద్ద స్కెచ్ ఉంటుంది. అలాంటిదే విజయసాయి రెడ్డి రాజీనామా. ఇప్పుడు రాజీనామాతో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన పావులు కదపబోతోంది. వైసీపీకి విజయసాయి రెడ్డి రాజీనామా చేశారు. తనకు రాజకీయాలతో సంబంధంలేదని ఇక వ్యవసాయం చేసుకుంటానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఎంపీ పదవికి కూడా రాజీనామా చేయడం అది ఆమోదం పొందడం జరిగిపోయింది. ఈ రాజీనామా కేంద్రంగానే బీజేపీ ఎత్తులు పై ఎత్తులు వేస్తోందని సమాచారం. అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కీలక నిర్ణయాలు తీసుకుటుందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా ప్రస్తుతం పురందేశ్వరి ఉన్నారు. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమించాలని ఎప్పటి నుంచో కాషాయ నాయకత్వం యోచిస్తోంది. దీని కోసం అనేక సమీకరణాలను పరిశీలిస్తోంది. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలా లేకుంటే సామాజిక లెక్కలు చూసుకొని అధ్యక్షుడిని ఖరారు చేయాలా అనే అంశంపై గత కొన్ని రోజులుగా చర్చలు సాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడి నియామకం విషయంలో చర్చలు సాగుతున్న టైంలోనే విజయసాయి రెడ్డి ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. మొదటి నుంచి బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆయన సొంత పార్టీలో మూడు నాలుగేళ్లగా ఉక్కపోతకు గురవుతున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడీ జరిగిన తర్వాత వైసీపీలో ఆయనకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. అందుకే బయటపడేందుకు చాలా ప్రయత్నాలు చేశారట. అలాంటి ప్రయత్నాల్లో పార్టీ మారడం కూడా ఒకటిగా చెబుతున్నారు. వైసీపీకి ముగ్గురు ఎంపీలు రాజీనామా చేసిన టైంలోనే విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఆయన వీటిని ఖండించారు. కానీ అది నిజమేనని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరేందుకు చాలా విధాలుగా ప్రయత్నాలు చేశారట. అయితే విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తి వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరితే తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మిత్ర పక్షాలైన టీడీపీ, జనసేన అభ్యంతరం వ్యక్తం చేశాయిట. టీడీపీ అయితే విజయసాయి రెడ్డి ప్రయత్నాలకు పూర్తిగా రెడ్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవేళ బీజేపీలో ఆయన చేరితే మూడు పార్టీల నేతలు, కేడర్‌తోపాటు రాష్ట్ర ప్రజల నుంచి కూడా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ అధినాయకత్వానికి వివరించారు. ఇది రాజకీయకంగా కూడా చాలా పెను ప్రభావం చూపుతుందని తెలిపారట. జరగబోయే పరిణమాలు వివరించారట. అందుకే ఆయన్ని చేర్చుకోకపోవడమే మంచిదని నచ్చజెప్పారని టాక్. ఆంధ్రప్రదేశ్‌లో రెండు మిత్ర పక్షాలతోపాటు, రాష్ట్రంలోని బీజేపీ నేతలు కూడా అందుకే అంగీకరించలేదు. ఆయన రాకతో ప్రజల్లో పలుచన అవుతాని కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇచ్చినట్టేని గట్టిగానే చెప్పారని తెలుస్తోంది. దీన్ని పరిగణలోకి తీసుకున్న బీజేపీ అధినాయకత్వం పరిస్థితిని విజయసాయి రెడ్డికి వివరించింది. రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండాలని కోరింది. పార్టీలో చేరికకు అంగీకరిస్తేనే తాను రాజీనామా చేస్తానంటూ చెప్పేశారు. ఎలాంటి లబ్ధి జరగనప్పుడు తాను ఆ సీటును కూటమికి ఎందుకు ఇవ్వాలనే ప్రశ్న ఆయన నుంచి వచ్చింది. విజయసాయి రెడ్డి రాజీనామాకు ఇలా పీఠముడి పడటంతో బీజేపీ అధినాయకత్వం ఆలోచనలో పడింది. కీలకమైన జమిలీ ఎన్నిల బిల్లు ఆమోదం పొందే నాటికి రాజ్యసభలో మెజార్టీ సాధించాలని భావిస్తున్న ఆ పార్టీ అడుగులు ముందుకు పడకుండా పోయాయి. ఈ టైంలోనే లీడ్ తీసుకునేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముందుకు వచ్చారు. విజయసాయిరెడ్డిని ఒప్పించే బాధ్యతను తీసుకున్నారట. ఏ పార్టీలో చేరకుండా రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండేలా విజయసాయిరెడ్డిని ఒప్పించడంలో సుజనా చౌదరి విజయవంతమయ్యారట. ఆయన ప్రోత్బలంతోనే విజయసాయిరెడ్డి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇలా చేసేందుకు ఆయనకు కీలకమైన హామీలు లభించాయనే టాక్ నడుస్తోంది. ఎవరి ఒత్తిడి, ఎలాంటి లబ్ధి లేకుండానే తాను రాజీనామా చేసినట్టు విజయసాయి రెడ్డి చెప్పిప్పటికీ తెరవెనుక పెద్ద మంత్రాంగమే నడిచిందని అంటున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో బీజేపీ తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టనుంది. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి ఈ సీటు కేటాయించనుంది. మరోవైపు విజయసాయి రెడ్డి కుమార్తె రాజకీయం అరంగేట్రానికి కూడా బీజేపీ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీలో ఆమె త్వరలోనే చేరనున్నారు. దీనికి విజయసాయి రెడ్డి కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న సుజనాచౌదరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించలేని పరిస్థితి ఉంది. అందుకే ఆయన్ని ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా చేయబోతున్నారని తెలుస్తోంది. విజయసాయిరెడ్డితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దినందుకు ఆయనకు అధ్యక్షపదవి బీజేపీ ఆఫర్ చేస్తోందని సమాచారం. ఈ వారంలో ఈ ప్రకటన ఉంటుందని అంటున్నారు. ఈ పదవి కోసం చాలా మంది పోటీ ఉన్నప్పటికీ సుజనా చౌదరి అయితే మిత్ర పక్షాలు కూడా ఓకే చెప్పారని సమాచారం. ఇదన్నమాట ఆంధ్రప్రదేశ్‌లో బటర్‌ఫ్లై ఎఫెక్ట్ రాజకీయాలు

## విజయసాయిరెడ్డి బాటలో అయోధ్య రామిరెడ్డి

గుంటూరు, జనవరి 28, విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా ఉండే మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా మిడియా ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చే వారం రాజ్యసభ చైర్మన్ కు రాజీనామా లేఖ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. ఆయన కూడా రాజీనామా చేస్తున్నారు. ఆయన బీజేపీలో చేరుతారా లేకపోతే పదవికి మాత్రమే రాజీనామా చేసి వైసీపీలోనే ఉంటారా అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో వీరు ఇలా రాజీనామాల నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. పదవి కాలం ఇంకా ఐదేళ్ల వరకూ ఉన్నా వీరు హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరు ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఆయనను బీజేపీ కూడా చేర్చుకునే అవకాశం ఉండదు. అందుకే ఆయన రాజకీయ సన్యాసం తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అయితే అయోధ్య రామిరెడ్డి మాత్రం బీజేపీలో చేరుతారని అంటున్నారు. ఆయన మళ్లీ ఆ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికవు తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ మోహన్ రెడ్డికి ఈ రాజీనామాల అంశంపై స్పష్టత ఉందో లేదో వైసీపీ వర్గాలకు అంతు చిక్కడం లేదు. కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం వెళ్లిన ఆయన ఇంకా తిరిగి రాలేదు. ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టత లేదు. నెలాఖరులో వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పుకండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. ఏమైనా వైసీపీలో వ్యవహారాలు మాత్రం పూర్తి స్థాయిలో చర్చనీయాంశం అవుతున్నాయి.

## ఢిల్లీ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల నేతలకు బాధ్యతలు

తిరుపతి, జనవరి 28, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలో గెలుపును బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి కీలక నేతల్ని , చురుగ్గా పని చేసేవారిని ఢిల్లీకి పిలిపించి వారికి బాధ్యతలు అప్పగించారు. అమిత్ షా వారితో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధితో పాటు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా హైకమాండ్ పిలిపించిన వారిలో ఉన్నారు. వారందరికీ అమిత్ షా దిశానిర్దేశం చేశారు.ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఓటర్లుగా ఉంటారు. తెలుగు వారు కూడా చాలా నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రబావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు ప్రచారం చేస్తున్నారు. రాహతాస్ నగర్ నియోజకవర్గంలో విష్ణువర్ధన్ రెడ్డి తెలుగు ప్రజల్ని కలుసుకున్నారు.కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే.. తెలుగు వారు ఎక్కువగా ఉంటే.. ఏపీ బీజేపీ నుంచి కీలక నేతలు వెళ్లి ప్రచారం చేస్తూ ఉంటారు. నియోజకవర్గాలకు ఇంచార్జులుగా ఉండి గెలుపు కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఈ సారి మహారాష్ట్ర తరహాలో తెలుగు రాష్ట్రాల అగ్రనేతల్ని పిలిచి ప్రచారం చేయించే అవకాశం ఉంది. మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఢిల్లీలోనూ ఆయన ప్రచారం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ప్రచారం చేయాల్సి ఉన్నా.. ఆయన సోదరుడి ఆకస్మిక మరణంతో క్యాన్సిల్ అయింది. ఈ సారి ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఎన్నికల ప్రచారం ఫిబ్రవరి మూడో తేదీ వరకూ ఉంటుంది.

## అందరికి ఇళ్లు.... స్కీమ్ డిటైల్స్...

తిరుపతి, జనవరి 28, (న్యూస్ పల్స్)

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పథకాల్లో ఒకటి అందరికీ ఇళ్లు. ఈ స్కీమ్ పేరుతో ప్రభుత్వం జీవో జారీ చేసింది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు మహిళల పేరుతో ఇవ్వనుంది సర్కార్. ఏజెన్సీల ద్వారా ఇళ్లు నిర్మించనుంది. స్థలం లేదా ఇల్లు పొందిన వారికి పదేళ్ల తర్వాత హక్కులు లభించనున్నాయి.ఒక్కసారి మాత్రమే ఇంటి స్థలం పొందేందుకు అర్హులు. ఆధార్, రేషన్ కార్డుకు ప్లాట్ అనుసంధానం చేయనుంది ప్రభుత్వం. రెండేళ్లలో ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.అందరికీ ఇళ్లు స్కీమ్ కి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది ప్రభుత్వం. ఈ స్కీమ్ కి ఎవరెవరు అర్హులు, లబ్దిదారులను ఎలా ఎంపిక చేస్తారు తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది.

మార్గదర్శకాలు ఇవే..

పట్టణాల్లో ప్రభుత్వ స్థలం ఉన్న చోట 2 సెంట్ల చొప్పున కేటాయిస్తారు. అదీ ఆ ఇంటి మహిళ పేరుతోనే..

పట్టణాల్లో ప్రభుత్వ భూములు లేని చోట ఏపీ టిడ్కో, యూఎల్బీ, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా నిర్మించి ఇవ్వాలని సర్కార్ నిర్ణయం..

ఇంటి స్థలం, లేదా ఇల్లు పొందిన వారికి దానిపై పూర్తి హక్కులు.. కేటాయించిన నాటి నుంచి పదేళ్ల తర్వాతే లభిస్తాయి

జీవితంలో ఒకసారి మాత్రమే ఇంటి స్థలం లేదా ఇల్లు పొందడానికి అర్హుడు

పట్టా ఇచ్చిన రెండేళ్లలోగా లబ్దిదారు ఇంటిని నిర్మించుకోవాలి..

డూప్లికేషన్ లేకుండా ప్లాట్ ను ఆధార్, రేషన్ కార్డులకు లింక్ చేస్తారు..

## సమస్యల పై ఎంపీ కి వినతులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 28-ఎంపీ శబరమ్మా మా వినతులు తీసుకొని అధికారుల ద్వారా పరిష్కారం చూపించు అంటూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భాధితులు వినతి పత్రాలతో తరలిరావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు భాధితులు పోటీ పడడంతో తీవ్ర వత్తిడి కావడంతో పరిస్థితిని గమనించిన నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు పోలీస్ బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించారు. ఆత్మకూరు మండలం ముష్టపల్లె, సిద్దపల్లె, పెద్ద అనంతపురం గ్రామస్థులు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి నిర్మాణం వల్ల మా గ్రామాలకు ప్రస్తుతం ఉన్న రహదారి మూసుకుపోతుందని, మండల కేంద్రం ఆత్మకూరుకు వచ్చేందుకు అదనంగా మూడు కిలోమీటర్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లి, రావాల్చి వస్తుందని నేషనల్ హై వే అధికారుల ద్వారా మా గ్రామాల సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల మండలం అయ్యాలూరిమెట్ట వద్ద 167 కె జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, స్థలాలు జీవనధారం కోల్పోతు న్నామని, ముళ్ల చెట్లతో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ భూములకు గజం రూ. 5000 వేలు, 40 ఏళ్లుగా నివాసం ఉన్న మా పక్కా ఇళ్లకు గజం రూ. 1500 లు ఇవ్వడం అన్యాయం అని మాకు పరిహారం పెంచి ఇప్పించాలని అయ్యలూరు మెట్ట భాదిత మహిళలు ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి పి మస్తాన్ వలి ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లా వికలాంగులసంక్షేమశాఖవారుఅర్హులైన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, సెల్ ఫోన్లు, ల్యాఫ్ ట్యాప్ లు తదితర ప్రభుత్వం అందించేవి ఇవ్వడం లేదని వాటిని ఇప్పించి దివ్యాంగులకు మనో దైర్యం కల్పించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. ఇలా గ్రామ సమస్యలు, వ్యక్తిగత, ప్రభుత్వం నుంచి రావాల్చిన నిధుల బకాయి తదితరు సమస్యలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రాల రూపంలో భాధితులు అందించారు. మీ అందరికి అధికారుల ద్వారా దశల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.

### బ్రహ్మోత్సవాలకు అమ్మవారి తరుపున 1.50 వేలు




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 28- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోని కళ్యాణమహోత్సవము నకు అమ్మవారి తరపున దాతలుగా ఉండుటకు అవకాశం ఇవ్వాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి నిటాంజానియా దేశములో ఉంటున్న మహానంది దేవస్థానం మాజీ సూపరింటెండెంట్ సీతారత్నకుమారి కుమారుడు కుర్రా వెంకయ్య చౌదరి, జయలక్ష్మి దంపతులు కు,హేమంత్ చౌదరి, శ్రీ వాత్సవ్,లు 1 లక్ష 50 వేల రూపాయ లను దేవస్థానంఅక్కౌంట్కుజమచేసినారు. సంబంధించిన అభ్యర్ధన ను అర్చకులు పండితుల ద్వారా ఈఓ గారికి అందించారు

## ఏపీలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ డీజీపీ


శ్రీకాకుళంఏపీ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ అనేది పెరిగిందని ఇతర నేరాలు తగ్గి ఈ కేసులు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. శ్రీకాకుళంలో మాట్లాడుతూ.. "సైబర్ క్రైమ్ అనేది దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న అంశం. దీనిని ఎలా అదుపు చేయాలని ఆలోచిస్తున్నాం. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని యోచిస్తున్నాం. నిపుణులను ఉపయోగించు కోవడం ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యమని పేర్కొన్నారు.

## పేదలకు ఇచ్చే స్థలాలకు సవాలక్ష షరతులా



విభారే న్యూస్ ఆదోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి నిరుపేద కుటుంబానికి గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇల్లు నిర్మించుకోవడానికి 4 లక్షల రూపాయలు నగదు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏరు దాటిన తర్వాత తెప్ప తెగలబట్టినట్లు కూటమి సర్కార్ వ్యవహరిస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి యస్.సుదర్శన్ ,సహాయ కార్యదర్శి విజయ్, లక్ష్మి నారాయణ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శిఓ బి నాగరాజు తదితరులు అన్నారు. స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయము నందు వారు మాట్లాడుతూ పట్టణ ,మండల, గ్రామాలలో ఇంటి స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం కీలక షరతులు ఏర్పాటు చేయడం సరైనది కాదని ఎన్నికల ముందు ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను అమలుచేయకుండాఆర్థికపరిస్థితులు సరిగ్గాలేదని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి సూటిగా హెచ్చరించారు. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినఏడునెలలలోఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై కోట్ల రూపాయలభారముమోపిందని,ప్రభుత్వం తీసుకొచ్చినటు వంటి రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలు స్వీకరిస్తామని లబ్ధిదారులతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హనుమప్ప గోరుకల రాముడు పాల్గొన్నారు

## రాజగోపుర నిర్మాణమునకు విరాళం అందజేసిన ఆలూరు వాస్తవ్యులు..




విభారే న్యూస్ జనవరి 28 కౌతాళం..శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు ఆలూరు వాస్తవ్యులైన గూడూరుజ్యోతిగూడూరు,భాస్కర్ శెట్టి ?.1,00,116/-డోనేషన్ఆఫీస్నందు విరాళంగా చెల్లించియున్నారు. అధికారులు దాతలకు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన జూనియర్ అసిస్టెంట్ వి కుమారయ్య దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకు అధికారులు కృషి చేయండి

### 20 సూత్రాల అమలు కార్యక్రమ ఛైర్మన్ లంకా దినకర్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 28-స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా 20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 20 సూత్రాల ఫార్ములా కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్,నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులు సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీవికసిత్ భారత్లక్ష్యంగానిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళికరూపొందించివికసిత్నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకుఅధికార యంతరంగం కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 113 కోట్ల రూపాయలకు గాను 92 కోట్లు ఖర్చు పెట్టారని ఇంకా 21 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని నిధులు మునిగిపోకుండా ప్రణాళికవిధంగాఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి వేతనదారుల కూలీ 300 రూపాయలు అయితే జిల్లాలో సగటున 246 రూపాయలు మాత్రమే వుందని దినసరి సరాసరి ఒటునుపెంచేందుకుసరైన చర్యలు తీసుకోవాలన్నారు. .జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవచ్చని దీంతో నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# నాడు రద్దు.- నేడు పునరుద్ధరణ

### నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ లో వింత పోకడ

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 28 : శ్రీ నిధి హోటల్ నుంచి పద్మావతినగర్ మేయిన్ రోడ్డు వరకు 50 అడుగుల మాస్టారు ప్లాన్ రోడ్డును 31-7-24 కౌన్సిల్ తీర్మానంలో రద్దు చేసారు. అదే రోడ్డును ఈ రోజు జరిగిన కౌన్సిల్ అజెండా లో పొందుపరిచి ఆమోదం తెలపడం ఎంతవరకు సమంజసమని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం చైర్పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నిర్వహించారు. అజెండాలోని 24-అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేశారు. శ్రీనిది హోటల్ నుంచి పద్మావతి నగర్ వరకు 50 అడుగుల రోడ్డు వెడల్పులో ఏడున్నర సేంట్ల స్థలం కోల్పోయిన బాధితులకు తగిన న్యాయం చేయాలని మహబూబ్ వలి పేర్కొన్నారు. జనాభాకు తగిన విధంగా రోడ్డు వెడల్పు చేయడం మంచి శుభ పరిమాణమేనని పన్నెండవ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ అన్నారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి తగు విధంగా రద్దు చేసిన రోడ్డును పునరుద్ధరణ చేయాల్సి వచ్చిందన్నారు. ప్రతిపాదనలు కర్నూలు పట్టణాభివృద్ధి సంస్థకు




పంపిస్తున్నట్లు కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. రిటైర్డ్ సైనిక ఉద్యోగి మున్సిపల్ కార్యాలయం లో మరణించడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మున్సిపాలిటీలో ఎదోక ఉద్యోగం ఇవ్వాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కౌన్సిలర్ దేశం సులోచన డిమాండు చేశారు. వీక్లీ మార్కెట్ వద్ద మున్సిపల్ అధికారులు నర్సరీ ఏర్పాటు చేయడం మంచిదేనని కాని దాన్ని సక్రమంగా అమలు చేయాలని ఛైర్ పర్సన్ మాబున్నిసా కోరారు. వీధి కుక్కల నియంత్రణ కోసం నిధులను విడుదల చేశారు. కాని నియంత్రణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఛైర్ పర్సన్ మాబున్నిసా అధికారులకు సూచించారు. పట్టణంలో వివిధ రకాల పన్నులు 30 కోట్లు రావలసిందని, దానిని సకాలంలో చెల్లించి



పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు . బకాయిదారులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు అధికారులకు సూచించారు. గతంలో అమృత్ పథకం కింద విడతల వారీగా కొళాయి డబ్బులు కట్టాల్సిందేనని కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని శానిటేషన్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఎమ్ ఈ గురప్పయాదవ్, డీఈలు, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, రెజ్వాన, ఆర్ ఓ అంజనేయులు, శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, లక్ష్మినారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# కూలిన సలీంనగర్ బ్రిడ్జి

### పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 28-నంద్యాల స్థానిక 35 వ వార్డు సలీంనగర్ నందు గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జి నేడు ప్రమాదవశాత్తు కూలిపోవడంతో ఆ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి బృందంతో అక్కడికి వెళ్లి కూలిన బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది .. అనంతరం వారు మాట్లాడుతూ 2017 లో తెలుగుదేశం పార్టీ హయాంలో శాంక్షన్ అయిన బ్రిడ్జిని అనంతరం 2019 లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకమైన బ్రిడ్జిని నిర్మించడంతో ఈరోజు ఆ బ్రిడ్జి కూలిపోయిందని . అక్కడ జనాలు తిరగకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు బ్రిడ్జి తో పాటు దాని ఆనుకోని ఉన్న స్తంభాలు కూడా పడిపోవడంతో



పెద్ద పెను ప్రమాదమే తప్పిందని తెలిపారు ఇలాంటి బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టు పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త సుధాకర్ , టిడిపి వార్డు ఇన్చార్జిలు , నాయకులు , కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు

### పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మునిసిపల్ కమిషనర్లు పనిచేయాలి :మంత్రి నారాయణ

అమరావతిమున్సిపల్ కమిషనర్ల సంఘం డైరీ 2025 ను మంత్రి నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగ నరసింహారావు ,బాలస్వామి,ఇతర నాయకులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్లు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉంది. మున్సిపాలిటీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. భవనాలు, లే అవుట్ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగించాం. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేలా అధికారులు పనిచేయాలని అన్నారు. మున్సిపాలిటీలకు టౌన్ ప్లానింగ్ అనుమతులను ఇవ్వడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190